
## మంటలు...మంటలు

వల్లని పొగలమధ్య నాల్కలు చాస్తున్న ఎర్రని మంటలు! ఆ మంటలమధ్య నిస్స హాయంగా తప్పించుకొనే దారిలేక నిల బడిన బస్సు....కదలలేని బస్సుని మరింత ఆనందంగా మంటలు కౌగలించుకున్నాయి. కాలుతున్న బస్సులని, బాణసంచా కాలు స్తున్నట్టుగా సంబరంగా చూస్తున్నారు భావి భారత పౌరులైన విద్యార్థులు కొందరు. ఇలాంటి దేశానికి భవిష్యత్తు అంధకారం అన్నట్టు చుట్టూనల్లటిపొగ కమ్ముకొంటోంది.

ఫైరింజను గణగణలు.... పోలీసుల విజిల్సు.... జనం హాహాకారాలు..బూట్ల చప్పుడు....లాఠీచార్జీలు....టియర్ గ్యాస్‌లు. అరగంటకి పరిస్థితి అదుపులోకి వచ్చింది. మంటలు చల్లారి బస్సులు మాత్రం అస్థి పంజరాల్లా నిలబడ్డాయి. రోడ్డంతా పగిలిన సీసాపెంకులు, రాళ్ళు,రప్పలు తప్ప మను ష్యులు లేరు-

ఎందుకు బస్సులు తగలెట్టారు? ఏమో! దేనికోసం? తెలీదు.... తెలీదు.... జవాబు తప్ప అసలు సంగతి ఎవరికీ తెలీదు. ఏం లేదు! వడ్లగింజలో బియ్యం గింజ....సిటీ బస్సెక్కిన విద్యార్థులలో కొందరి దగ్గర టిక్కెట్టులేదు- కండక్టరడిగాడు- జవాబు లేకపోతే దబాయించాడు.... అయ్యో అదీ అపరాధం.... కండక్టరు అతని డ్యూటీ



అతను చెయ్యడం విద్యార్థులని అవమానించడం....ఉడుకు రక్తం పొంగింది. అష్ట రాల్ ఓ కండక్టరు స్టూడెంటుని బస్సు దిగ మంటాడా? దిగం....అయితే బస్సు కద లదు.... మాటలు-చేతులు కలిశాయి, రెండు

# గట్టిమేలు తలపెట్టవోయ్

డి. కామేశ్వరి

పార్టీలు రెచ్చిపోయారు. మేం లేని బస్సు ఎలా కదులుతుందో చూస్తాం? పంతాలు- పౌరుషాలు- ఫలితం.... బస్సు లాగ లెట్టారు.... జనం పరిగెట్టారు.... ఒకటి.. రెండు....మూడు....అందిన బస్సులు లాగ లెట్టి కండక్టరు మీద కక్ష తీర్చుకున్నారు. బస్సులు కండక్టరుబాబుగారి సొమ్ము కాదు, బస్సులు తగలెట్టుకుంటే యిబ్బందిపడేది తామేనని గుర్తించలేని దురహంకారంతో బాణాసంచా కాల్చినట్టు కాల్చారు-

o o o

సిటీకాలేజీ ముందు గంటనించి తెలిసిన ముఖం ఎవరిదన్నా కనిపిస్తుందేమోనని తచ్చాడుతున్న అవధానిగారు ఐదారుగురు కలిసి వస్తున్నవారిలో మురళీకృష్ణని గుర్తించి ముందుకెళ్ళారు. "బాబూ....చిన్నమాట. నీ పేరు మురళీ కదూ నాయనా..." అనడిగారు.

"మీరా మాష్టారూ....ఏమిటిలావచ్చారు ఏం కావాలి? ఒరేయ్.... హైస్కూల్లో తెలుగు చెప్తారురా యీయన" అన్నాడు పక్కనవాళ్ళతో.

"బాబూ....మీకిప్పుడు ఏం పనిలేకపోతే ఒక్క పది నిమిషాలు నాతో వస్తారా బాబూ చిన్న పనుంది...." అభ్యర్థించారాయన. కుర్రాళ్ళు మొహాలు చూసుకున్నారు....

"ఏం పనో చెప్పండి మాష్టారూ... పదండి- ఎక్కడికి వెళ్ళాలి" అన్నాడు మురళీకృష్ణ.

"రండి బాబూ.... రండి.... నేను చెప్తాను రండి, మా యింటికి వెడదాం.. ఒక్క పది నిమిషాలు చాలు...." అంటూ ఆయన ముందుకు దారితీసారు.

పాతకాలం పెంకుటిల్లు- పెచ్చులు ఊడిపోయిన నేల, సున్నంలేని గోడలు- పెంకులూడిన కప్పు ఆ యింటి శిథిలావస్థని సూచిస్తూంది.

"బాబూ యిదే మా యిల్లు..ఈ అరుగు మీద కూర్చోండి బాబూ...." అన్నాడాయన ముందున్న వరండా చూపిస్తూ....


"నాన్నా....నాన్నా....బాబుని తెచ్చావా? తెస్తానన్నావు తేలేదేమిటి నాన్నా...." అవధాని గారి గొంతు విని చటుక్కున ఒక యువతి పైకి వచ్చి మేష్టారి ఉత్తరీయం లాగుతూ అంది. మాసిన చీర, వేళ్ళాడుతున్న జాకెట్టు, తైలసంస్కారంలేని జుత్తు అదోరకం చూపులు....ఆ మాట చూడగానే ఆమె మతిలేనిదని అందరికి తెల్సిపోయింది.

"పిచ్చిమొహందానా....లోపలికి రావే.. ఆయనకి నీ కొడుకు గురించి, నా కాపురం గురించి చింత వుంటే మన బతుకు ఇలా ఎందుకు తగలడ్తాయ్....నడు లోపలికి" అంటూ విసురుగా వచ్చిన మరో యువతి వరండాలో వాళ్ళని చూసి మొహంచిట్లించి కొరకొరలాడుతూ తండ్రిని చూసి లోపలికి వెళ్ళిపోయింది.

అవధానిగారు విషాదంగా నవ్వుతూ....

"ఇదీ బాబూ నా బతుకు. కన్నకూతుళ్ళ చేత యీసడింపబడే బతుకు బాబూ నాది. దౌర్భాగ్యుడిని నాయనా నేను....లాంఛనాలు సరిగా జరపలేదని కన్నబిడ్డని అట్టే పెట్టుకుని డబ్బు తెచ్చేవరకు గడప తొక్కొద్దని కూతురిని తరిమేస్తే, కొడుకుకోసం పిచ్చిదయిన ఒక కూతురు- తల తాకట్టు పెట్టి ఎలాగో పెళ్ళిచేస్తే ఇది తే, అది తే అని నిమిషానికోసారి పుట్టింటికి తరుముతుంటే యిక్కడ ఏ గసులూ లేని నేను అడిగినప్పుడల్లా డబ్బియలేని నా అసమర్థత వా

రెండో కూతురు కాపురాన్ని బలిచేసింది. బాబూ చేసే బడిపంతులుద్యోగానికి ముగ్గురాడపిల్లలు, ఇద్దరు మగపిల్లలని దరిచేర్చే శక్తి లేకపోయింది. పెద్దకూతురి పెళ్ళి ఎలాగో అయిందనిపించాను- రెండో కూతురి పెళ్ళికి అప్పు చేసాను- మూడో కూతురి పెళ్ళికి తాతలనాటి యీ యిల్లు తనఖా పెట్టాను- ఉన్న యిద్దరు కొడుకులు చావలేక బతకలేని గుమస్తా ఉద్యోగాలు చేసుకుంటూ తమ సంసారాలు యీదుస్తుంటే యీ సంసారం బరువు వారి నెత్తిన ఎక్కడ పెట్టను- పెట్టినా వాళ్ళు బరువు మోయలేమని ఖచ్చితంగా చెప్పేశారు. యింక నేనేం చెయ్యను బాబూ.... మళ్ళీఏడే రిటైరవుతాను- చేతికి రావాల్సిన ప్రావిడెంటు ఫండు వగైరాలు చేతికిరాకముందే మూడొందలు ఖర్చయిపోయాయి. ఏంపెట్టి, ఎక్కడతెచ్చి యీ ఆడపిల్లల కాపురాలు నిలపను నాయనా.... ఆర్నెల్ల పాలుతాగే పసివాడన్న జాలికూడా లేకుండా డబ్బు తీసుకొస్తేనే యీ యింట్లో అడుగుపెట్టు అని పిల్లాడినిలాక్కుని పుట్టింటికి తరిమారు ఆ కిరాతకులు- ఆరోజునుంచి మతి పోగొట్టుకుందీ కూతురు- అనుక్షణం పసివాడికోసం కలవరిస్తుంది-తిండి, నిద్రలేకుండా ఏడుస్తుంది. రెండేళ్ళనించి దాని దుఃఖం మాటలతోతప్ప చేతలతో తీర్చలేని అసమర్థుడిని-యింకఆఖరి కూతురువుంది నాయనా అది నాల్గుముక్కలు చదువుకుందేమో.... కన్నతండ్రిని యింత చాతకాని వెధవ్వి ఎందుకు కన్నావు అని నిలేస్తుంది. కనిపిస్తే చాలు సూటిపోటి మాటలు విసురుతుంది. కళ్ళతోనే నిలువునా దగ్ధంఅయ్యేట్టు చూస్తుంది. పాతికేళ్ళ కూతురు మొగుడుండీ మోడులా బతుకుతున్నందుకు నాబాధ దానికేం తెలుసు నాయనా....డబ్బుండి వాళ్ళడిగింది మొహాన పారేసి కాపురానికి పంపలేదంటే కన్న తండ్రిని నిలువునా చీల్చాల్సిందే-నా బతుకు తెలిసి అదలా అందంటే దానిబాధ దానిది-




ఋరుగుపొరుగు అనేమాటలు, చూపులు ట్టు
కోడం ఒక ఎత్తు.... ఓఆడపిల్ల పుట్టి ప్లో
పడుండాలంటేపడే బాధ దానిది-ఏంచెయ ను
బాబూ అశక్తుడిని- నాన్నా బాబుని తెచ వా
అనే ఆ కూతురు- మొగుడింటికి పం వా
అనిచూసే యీ కూతురికి మొహం పె
లేక రోజులోపదిపన్నెండు గంటలు బం టే
తిరుగుతాను....బాబూ యిదంతా మీకెం కు
చెపుతున్నాననుకుంటున్నారా...." శు
హాసం చేశారాయన.

విద్యార్థులు మొహం చూసుకున్నా -
అవధానిగారివంక జాలిగా చూశా .
"మాష్టారూ.... అయ్యో.... వింటుం నే
మాకింత బాధగావుంది, మీరెలాభరిస్తున్నా
యిదంతా- మేష్టారు మేం ఏం చెయ్యగ ం
చెప్పండి- మహాఅయితే అందరం చ
లేసుకుని తలా ఐదోపదో యివ్వగలం
మా స్టూడెంటు లీడర్‌కి చెప్పి అంద ం
తోచిందేదో యిచ్చే ప్రయత్నం...."

"వద్దు బాబూ....వద్దు.... డబ్బుకో
నేనడగడంలేదు నాయనా.... చిన్నవాళ ,
చదువుకునే విద్యార్థుల దగ్గర డబ్బు ద
త్తేంతకి దిగజారి ఆత్మాభిమానాన్ని వదు
కోలేను నాయనా.... డబ్బు సహాయం
రెన్నాళ్లు చేయగలరు బాబూ.... నాదో చి
మాట....విన్నాక మీ అభిప్రాయంచెప్పం

"ఏమిటి మాష్టారు అది - మావ
అయేది ఏదన్నా చేస్తాం...."


"నాయనా ఆ భరోసా చాలు..
చూడండి బాబూ.... మిమ్మల్ని కించప
స్తున్నాననుకోకుండా వినండి...." ఆయన
అందరివంక చూసాడు. కుతూహలంగా
అందరూ చెప్పమన్నట్టు చూసారు.

"బాబూ.... నాల్గురోజులకిందట ...జార్లో
స్టూడెంట్లు నాలుగు బస్సులు తగలబెట్టారు.
మీరో కాదో నాకుతెలీదు-విద్యార్థులనిమాత్రం
అందరూ చెప్పుకుంటూంటే విన్నాను -
నాయనా మీరు భావిభారతపౌరులు.... శక్తి
సామర్థ్యాలు పురోగమనంవైపు మళ్లాలిగాని
యిలా తిరోగమనంవైపుకూడదు బాబూ....
మీ సామూహిక శక్తి మంచిపనులకి వినియోగిం
చండి నాయనా- బస్సులు తగులెట్టుకుంటే
నష్టపోయేదిమీరే.... పరీక్షలకి వెళ్ళపోతే
నష్టపోయేది మీరే.... స్ట్రైకులుచేస్తే దాని
వల్లకష్టపడేదీ మీరే....తాత్కాలిక విజయం
మీద అవచ్చు. పరీక్షలు బాయ్‌కట్ చేస్తే
చదువు ఆలశ్యం అయేది మీకే.... కాపీలు
కొట్టి పాసయితే రేపు ఉద్యోగంలో చేరాక
ఎలా రాణించగలరు....లేదుబాబూ-ఉపన్యా
సాలుయివ్వాలని పిలవలేదు-నేననేది మీరు..
అంటే విద్యార్థులు.... దేశంలో అన్నిటి
కంటె చైతన్యశక్తి అన్నమాట- అలాంటి
శక్తిని యిలా నిరుపయోగపరచకండి
బాబూ.... మీరంతా కలిస్తే సాధించలేనిది
ఏదివుండదు! మిమ్మల్ని అడ్డుకుని ఆపగల
శక్తి ఎవరికీలేదు! ఆ శక్తితో మీరేమన్నా
చేయగలరు తల్చుకుంటే.... బాబూ ఆశక్తిని
నా కూతుర్లలాంటి అభాగినులని ఆదుకో
డానికి వినియోగించండి.... రోజూ పేప
ర్లలో చూస్తున్నారు....ఎందరెందరో అమా
యక యువతులు కట్న కానుకలకి బలిఅయి
ఆహుతులవుతున్నారు. పేపర్లో కనీసం
రోజుకి ఒకయువతి అత్త, ఆడబిడ్డల ఆరడికి
అగ్నికి సమిధలవుతున్నారు.... ఎందరో
యువతులు అత్యాచారాలకి గురిఅవుతున్నారు
మీరు అలాంటి వారి బతుకులు తల్చుకుంటే
బాగుచేయలేరా. లంచగొండితనం, బ్లాక్
మార్కెట్- అధిక ధరలు, అక్రమాలని
తల్చుకుంటే మీరు అదుపులో పెట్టలేరా?"

"మేమా.... మేం ఏంచేస్తాం మేష్టారు-
ప్రభుత్వం-చట్టం-న్యాయస్థానాలుచేయలేనిది
మేం ఎలా చెయ్యగలం?"

"ప్రతిది ప్రభుత్వం ఏంచెయ్యగలదు
నాయనా- శాసనాలంటే చేస్తుంది- ప్రజల
మలుపరచకపోతే ఆప్రభుత్వం ఏంచేస్తుంది?
కట్నాలు తీసుకోడానికివీల్లేదంటే తీసుకుంటు
న్నారు. తీసుకురాని ఆడపిల్లలు అత్తింట
నలిగిపోయి తట్టుకోలేక ప్రాణాలు తీసుకుం
టున్నారు. అలాంటివారికి మీరు బుద్ధిచెప్ప
లేరా నాయనా....మీ అందరూ కలిస్తే భయ
పడనివారెవరు? వూరూరా మీ స్టూడెంటు
లీడర్లు అందరిని పోగుచేసి ఒక్క వీధికి
ఒక్కొక్క రిప్రజెంటేటివ్‌ని తయారుచేసి
ఆవీధిలో యిలాంటి అరాచకాలు ఏంజరుగు
తున్నదీతెల్సుకుని, అందరూకలిసి ఆయింటి
మీదకి దండెత్తి బుద్ధిచెప్పి అమాయకపు
స్త్రీల బతుకులు బాగుపరచే ప్రయత్నం చేయ
వచ్చు- ఏ యింట్లోనైనా ఏ కోడలైనా కట్న
కానుకలవల్ల బాధపడ్తుంటే ఆ అత్తవారికి
బుద్ధిచెప్పచ్చు- మళ్ళీ అలాంటి ప్రయత్నం
జరగకుండా వారానికి ఓశలవురోజు అలాంటి
యిళ్ళకివెళ్ళి చూసిరావాలి.... ప్రతిసారి మీ
జోక్యంవుంటుందని తెలిశాక ఏఅత్త, ఆడ
బిడ్డలు కోడలిని రాచిరాపడడానికి భయ
పడ్తుంది- బాబూ.... కన్న బిడ్డకోసం అల
మటించే నా కూతురి తల్లి హృదయాన్ని
అర్థం చేసుకుని ఆదుకోలేరా?.... కన్న
తండ్రినే ఏహ్యించుకునే నాకూతురి కాపురం
నిలిపి ఆతండ్రి హృదయక్షోభ తగ్గించలేరా.
బాబూ మీరంతా కల్సి ఆలోచించండి....




మీ లీడరుతో మాట్లాడండి.... ఏ విధంగా చేస్తే బాగుంటుందో ఆలోచించి పథకం తయారు చేసుకోండి.... నాలాంటి అభాగులని ఆదుకోండి- ఏ న్యాయస్థానం ఏ పోలీసులు చేయలేని పని మీరు చేయగలరు... బాబూ యిది చెప్పడానికే పిలిచాను.... నా బిడ్డల కాపురం, నా బిడ్డలలాంటి తోటి అభాగినుల బతుకులు నిలబెట్టండి- అది చేడుకొడానికే యిదంతా చెప్పాను.... బాబూ మీ దయ...." మురళీకృష్ణ చేయిపట్టుకుని విలిలితుడై అన్నాడాయన.

వింటున్న విద్యార్థులు మొహాలు చూసుకున్నారు- వారికళ్ళల్లో వెలుగు.... మురళీ కృష్ణ ఉత్తేజితుడై.... "మాష్టారూ ఎంత చక్కగా చెప్పారు. మీమాటలు వింటుంటే ఏదో చెయ్యాలన్న ఉత్సాహంకలుగుతోంది. తప్పకుండా మీ మాటలు ఆలోచిస్తాం.... మేం అందరం మాట్లాడుకుని ఏంచెయ్యాల్సిందీ తేల్చుకుంటాం.... తరువాత మళ్ళీ మీదగ్గరికివస్తాం...."ఉత్సాహంగాఅన్నాడు.

"బాబూ.... ప్రతివూరికీ, ప్రతిగ్రామంలో మీవిద్యార్థులున్నారు....ఏవూరిలో, ఏవాడలో ఏ అన్యాయం, అత్యాచారంజరిగినా మీరున్నారు అణచడానికన్న భయం ప్రతి ఒక్కరికి కల్గించాలి.... ప్రతి వీధిలో ఏ వీధిలో వుండే అబ్బాయిలు ఆవీధి బాగోగులు తమవిగా భావించి వారాని కొక్కరోజు ప్రతి యింటికివెళ్ళి ఏ అన్యాయాలు, అక్రమాలు, అత్యాచారాలు జరుగుతున్నాయో తెల్సుకుంటూండాలి....విద్యార్థులంటే ప్రతివారికి దడ పుట్టేట్టు చెయ్యాలి. అప్పుడు యీ అరాచకాలకి, అన్యాయాలకి తావుండదునాయనా.. ఏం చేస్తారో మీదే భారం.... యీ దేశాన్ని రక్షించుకోవల్సిన బాధ్యత రేపటి పౌరులయిన మీదే!...."

"మాష్టారు.... తప్పకుండా మా చాతనయిన సహాయం చేస్తాం.... మా స్టూడెంట్ లీడర్‌ని కలుసుకుని మాట్లాడుతాం ... రేపొచ్చి ఏ సంగతి చెపుతాం. పదండిరా వెడదాం...." అందరు మాస్టారికి నమస్కారం చేసి శలవుతీసుకున్నారు.

ం ం ం

"అయ్యో.... అయ్యో..ఎవర్రా మీరు.. ఏమిటీ దౌర్జన్యం యింట్లో జొరబడి.... ఒరేయ్ వెధవల్లారా, ఓరి నాయనో నన్నొందుకిలా కష్టపెడ్తున్నార్రా.... బాబోయ్.... నాయనోయ్....రండర్రోయ్...."

"ఏయ్ ముసలీ నోరు మూసుకుని కూర్చుని మేం చెప్పేది విను ముందు. అరిచి మాట్లాడావంటే పళ్ళు రాలిపోతాయి.... విన్నావుకోవడానికి నీ బాబు ఎవడూ రాడు."

"ఓరి మీ జిమ్మడిపోను, దొంగవెధవల్లారా ఏం కావాల్రా మీకు?"

"చవ్ నోరుముయ్యి.... యీ పిల్లాడెవడు? నీ మనుమడా? అంటే కొడుకు కొడుకు! మరి కోడలు కూడా పుట్టింట్లో వుంటే ఆ పిల్లాడిక్కడెందుకున్నాడు.... పాలుతాగే పసివాడ్ని తల్లి నుంచి వేరు చేస్తావా, నీ దుర్మార్గాన్ని యింక మేం సహించం....లాంఛనాలకోసం తల్లీపిల్లల్ని వేరుచేస్తావా, రాక్షసీ నీవూ ఒక తల్లివే, డబ్బుకోసం యింత నీచానికి దిగుతావా.."

"ఓర్నాయనో....ఆ దొంగముండ రౌడీ వెధవల్ని పంపించింది బాబోయ్....దానమ్మ కడుపుకాలా....దీనసాధ్యంకూలా...."

"ముసలిదానా.... పోనీ చేయి చేసుకోవడం ఎందుకని చూస్తున్నాం.... నీ కోడలిని ఒక్కమాట అన్నావా అంటే పుక్కిలిరగదంతాం....పిల్లాడిని తల్లినుంచి వేరుచేసి కోడల్ని పంపించే అధికారం నీకెవరిచ్చారే మూడేళ్ళుగా ఆ తల్లి పిచ్చిదయింది నీవల్ల. యిదిగో నీ మనవడ్ని తీసుకెడ్తున్నాం దిక్కున్నచోట చెప్పుకో. యీ పిల్లాడిని తల్లికప్పగించి, ఆ తల్లి పిచ్చితగ్గితే మళ్ళీ యిద్దర్నీ తీసుకొస్తాం.... నీ కొడుకుతో చెప్పు. యీలోగా పిచ్చివేషాలు వేసి మరో పెళ్ళికి ప్రయత్నిస్తే ఏ కీలుకాకీలు విరగొడ్తాం- యీ యిల్లు పీకి పందిరేస్తాం... జాగ్రత్త."

"దొంగ వెధవల్లారా.... మా యింట్లో జొరబడి నన్నే బెదిరిస్తారా.... మి మ్మల్ని పోలీసులకి పట్టివ్వకపోతే చూడండి.... ఆ పిల్లాడి ఒంటిమీద చేయివేస్తే జైల్లో తోయిస్తాను. నా కోడలు, నా మనవడు-నాఇష్టం వచ్చినట్టు చేస్తాను. మధ్యన మీ రెవర్రా అడగడానికి-" ముసలావిడ రంకెలు వేసింది.

చేత్తోవున్న లాఠీతో ఒక్కడూ ఒకడు. "నోర్ముయ్....పిలు ఏ పోలీసులని పిలుస్తావో....పిలిస్తే మేంగాదు నీవు జైల్లో కూర్చుంటావు- కోడల్ని కాల్చుకు తిన్నందుకు రెండేళ్ళు, తల్లినించి బిడ్డని వేరుచేసినందుకు మరో రెండేళ్ళు జైల్లో కూర్చుందువుగాని....ఇదిగో యిప్పుడే చెపుతున్నాం.... పిల్లాడిని తీసికెళ్ళాక అమ్మాయి పిచ్చికుదిరాక కాపురానికొస్తుంది, అప్పుడు ఏవన్నా చేశావో- నోరు మెదిపావో, యీ ఇంటితోసహా నీకు నిప్పు పెడ్తాం.... ఇదిగో మీ వీథిలో వుంటున్న రాంబాబు మా వాడు- వారానికి ఓ రోజువచ్చి చూస్తాడు నీసంగతి- ఏదన్నా పిచ్చివేషాలేసావో నీ అంతు తేలుస్తాం మళ్ళీ అందరం వచ్చి- పిల్ల నిచ్చి పెళ్ళిచేసి కాపురానికి పంపిస్తే వెండికంచం,

చెంబు, సైకిలు, రేడియో అంటూ ప్రాణాలుతీసి కోడల్ని కాల్చుకుతింటావా. యిదిగో నీవుచేసే వెధవపని కొక్క- దెబ్బ చొప్పున యిలా దెబ్బలు రుచి చూడు-రుచి చూశాక మరి నోరెత్తకుండా కూర్చో... పిల్లాడిని మేం తీసుకు వెడ్తున్నాం. దిక్కున్నచోట చెప్పుకో" పదిహేనుమంది పదిహేను లాఠీ దెబ్బలు రుచి చూపించి గోడుగోడున ఏడుస్తున్న మునిలమ్మ కట్లు విప్పేసి, పిల్లాడిని బజావికి ఎత్తుకు వెళ్ళిపోయారు-

ం ం ం

"ఏవండీ మారమ్మగారంటే మీరేనా.. యిదిగో మీ కోడలిని కాపురానికి తీసుకొచ్చాం....పసుపు, కుంకం, చలిమిడి, చీర తెచ్చిందిలెండి. పదమ్మా లోపలికి నీవు...."పరిమంది అన్నదమ్ములు చెల్లెలిని కాపురానికి తీసుకొచ్చినట్టు తీసుకొచ్చారు.

"ఏయ్....ఎవరు మీరు....మా కోడలిని కాపురానికి తీసుకురావడానికి మీరెవరు.... ఏమిటిదంతా.... ఒసేయ్.... ఏ మొహం పెట్టుకు వచ్చావ నీవు....మీ నాన్న కట్నం తప్పిచ్చి పంపించాడా యింతకీ.... ముందు తప్పులేవి.... పంతగకిస్తానన్న రేడియో యిచ్చాడా?"

"ఏవండోయ్ మామ్మగారూ కట్నం తీసుకోవడం నేరమండీ. ఆ నేరానికిమిమ్మల్ని ఏడాది జైల్లో కూర్చోపెడతారని తెలుసా.. మరి అంతేక అమ్మాయిని కట్నం అని గట్టిగా అడక్కండి.... అడిగితే యిప్పుడే వెళ్ళి పోలీసులని పిలుచుకొస్తాం."

"ఏయ్ మీరెవరు? ఏమిటే గుంపంతా యింట్లోకి జొరబడ్డారు? బయటికి పదండి ముందు....అసలు మీరెవరు? ఏవండోయ్ ఈ కుర్రాళ్ళంతా ఎవరో వచ్చి గొడవ చేస్తుంటే వినపడ్డంలేదా?"

"ఏవండీ మగమహారాజుగారు మీరుండి చాతకాని చవటలా పెళ్ళాం కోడలిని కాపురానికి తీసికెళ్ళకపోయినా నోర్మూసుకు చూస్తున్నారా.... అయ్యో తమరు కాస్త కూస్తో చదువుకున్నట్టున్నారు- కట్నం తీసుకోడం నేరం అని, ఆ కారణంగా కోడలిని కాపురానికి తీసుకెళ్ళకపోవడానికి మీకేం హక్కు-లేదని తెలియదా...." వ్యంగ్యంగా అడిగారు.

"ఎవరుమీరు? ఏమిటిదంతా?"కోపంగా అన్నాడాయన.

"మీ పాలిటి యమదూతలం! ఎక్కడ అన్యాయం జరిగినా ఎదుర్కోడం మా రామదండు లక్ష్యం- అన్యాయాలని, అక్రమాలని చీల్చి చెండాడడం మా వృత్తి- మీ కోడలిని కాపురానికి తీసుకురాకుండా కట్న కానుకలకోసం బాధపెడ్తున్నారని తెల్సింది. అన్యాయం సహించం గనక అమ్మాయిని కాపురానికి తీసుకొచ్చాం. ఆ పిల్లని మళ్ళీ మీరు ఏమన్నా అన్నా, బాధలు పెట్టినా వూరుకోం....ఇదిగో యీ ప్రకాశం మీ వీధివాడు, మా తరుపున ప్రతివారం మీ యింటికివచ్చి ఆ అమ్మాయిని మీరేం బాధ పెడ్తున్నారో అడిగి వెడతాడు. ఏదన్నా జరిగిందో మీ అంతు తేలుస్తాం....ఉత్తి బెదిరింపనుకుంటున్నారేమో మీరు, మీ యిల్లు మీ సామాన్లు తిన్నగా వుండాలంటే యిది నిజం అని గుర్తించండి.... పోలీసులకి కంప్లయింట్ యిస్తే నష్టపోయేది మీరే.... ఏమ్మా కమలా నీకేం భయంలేదు, ఏమన్నా అంటే వెంటనే యీ ప్రకాశంకి వెళ్ళి చెప్పు. అయ్యా, అమ్మా బుద్ధిగా మసులుకుంటే మీకే మంచిది. వస్తాం. టా టా ఛీరియో...." అల్లరిగా టాటా చెప్పి అంతా కదిలారు.

ం ం ం

"బాబూ మీ రుణం ఎలా తీర్చుకోను నాయనా- నాకింత ఉపకారం చేసారు.... చాలు బాబూ యింకేం కోరను- ఒక్క-మాట బాబూ, దౌర్జన్యానికి వీలయినంతవరకు దిగకండి....నాలాంటి అభాగ్యులని ఆదుకోండి, మీ తోడబుట్టిన లాంటి స్త్రీలకి న్యాయం చెయ్యండి.... మీరెంచుకున్న విధానం బాగుంది. ప్రతివూరు,వాడలో యిలా జరిగిన నాడు కన్నీళ్ళుండవు బాబూ...." అవధాని




గారు కళ్ళు చెమర్చుతూ వుండగా అన్నారు.

"మేష్టారూ— మా చేతిలోది మేంచేస్తాం కాని అమ్మాయిలూ ధైర్యంగా యీఅన్యాయాలని ఎదుర్కోవాలి.... వారసహాయమైనపుడు మా సహాయం కోరాలి.... ప్రతి వూర్లో మా కాలేజి పిల్లలందరికి విషయం కరపత్రాలు పంచిపెట్టి చెప్పాం. వారిడ్యూటీ బోధపరిచాం....పేపర్లోకూడా వేయిస్తున్నాం. ఆడపిల్లలు తమలో తాము కుమిలిపోయి అన్యాయంగా బలిఅయిపోకుండా ధైర్యంగా ముందుకు వచ్చి మాకు కంప్లయింట్ యిస్తే తరువాత సంగతి మేం చూసుకుంటాం.."

"అలాగే బాబూ. నా చాతనయినంత వరకు అందరికి నేను చెప్తాను. బాబూ యిలాగే లంచగొండులని, బ్లాక్ మార్కెటీర్స్‌ని కూడా అదుపులోకి తేవాలి బాబూ."

"ఇదిగో మీతోటే మా రామదండు ప్రారంభోత్సవం జరిగింది. రామరాజ్యం నెలకొల్పడానికి సమయంకావాలి మాష్టారూ. ఒక్క- రోజులో ఏ అన్యాయాన్ని రూపుమాపలేం.... మమ్మల్ని ఆశీర్వదించండి మాష్టారూ.... మీ ఆశయం మాలో ఉత్తేజాన్నిచ్చింది....అది అణగారిపోయిఆరంభశూరత్వం అవకుండా వుండాలని దీవించండి-"

అవధానిగారు సంతోషంతో తబ్బిబ్బులవుతూ "మంచి పనికి ఎప్పుడూ భగవంతుని దీవెనె వుంటుంది నాయనా.... మిమ్మల్ని ఆ దేవుడు చల్లగా చూస్తాడు" ఆనందాశ్రువులు తుడుచుకున్నారాయన ●